W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

11-3-2025



## నిజాయితీగా సేవలు అందించాలి

- రెవెన్యూ శాఖపై అత్యధిక దృష్టి ఉంటుంది
- భూ చట్టాలపై పూర్తిగా అవగాహన ఉండాలి
- ప్రజలకు సేవా దృక్పథంతో మన విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

02

08



మహా పత్రిక ప్రత్యేక

## నిక్షిప్త చిట్ ఫండ్ డైరెక్టర్లు అరెస్ట్

- రిమాండ్‌కు తరలింపు
- టూ టౌన్ ఇన్స్‌పెక్టర్

గత కొంతకాలంగా నగరంలోని ప్రవేటు చిట్స్ నిర్వహిస్తు రెండు కోట్లకు పైగా మోసం చేసి చిట్టి బాధితుల నుండి తప్పించుకొని తిరుగుతున్న చిట్ ఫండ్ డైరెక్టర్లు సంగిశెట్టి కరుణాకర్, మూల ఉమామహేశ్వర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ తెలిపారు.



## యంగ్ ఇండియా స్కూల్స్‌కు భారీ నిధులు

- వైరా నియోజకవర్గానికి 200 కోట్ల నిధుల మంజూరు
- రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు
- అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచిన గత ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలను సాకారం చేసే కృషి
- సీతారామ ప్రాజెక్టు పునరుద్ధరణ
- రైతులకు గోదావరి జలాలు
- సీఎం, డిప్యూటీ సీఎంలకు ఎమ్మెల్యే రాందాస్ కృతజ్ఞతలు

10



## పంటలు కాపాడేందుకు అధికారులు

# సమన్వయంతో పని చేయాలి

- ప్రజలకు వాస్తవ పరిస్థితులపై సమాచారం అందించాలి
- చుక్కనీరు వృధా కాకుండా సమర్థవంతంగా నీటి నిర్వహణ జరగాలి
- రబీ సాగునీటి సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, సి.ఎస్..



10

ఖమ్మం, మహా


రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. సోమ వారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వం రావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

# సౌందర్య మరణం వెనుక కుట్ర?

## మంచు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు

- ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- హెలికాప్టర్ ప్రమాదం కాదు -హత్య అంటూ తీవ్ర ఆరోపణలు
- జల్‌పల్లిలోని గెస్ట్‌హౌజ్ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్
- మోహన్ బాబు నుండి ప్రాణహాని ఉందని ఫిర్యాదుదారుడి ఆరోపణ
- మంచు మనోజ్‌కు న్యాయం చేయాలని లేఖలో విజ్ఞప్తి

**ఖమ్మం - మహా:** టాలీవుడ్‌లో అప్పట్లో గ్లామర్‌తో పాటు మంచి నటనతో ప్రేక్షకులను మెప్పించిన నటి సౌందర్య మృతి గురించి మరోసారి సంచలన ఆరోపణలు బయటకొచ్చాయి. ఆమె హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిందన్న కథనంపై కొత్త కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా, సినీ నటుడు మంచు మోహన్ బాబు సౌందర్య మరణానికి కారకుడని, ఇది కేవలం ప్రమాదం కాకుండా ఓ కుట్రగా పరిగణించాల్సిన అవసరం ఉందని ఖమ్మం జిల్లా రూరల్ మండలానికి చెందిన వ్యక్తి జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. ఈ అంశంపై ప్రభుత్వం స్పందించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.


శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, ఖమ్మం
గారి దివ్యసముఖమునకు నమస్కరించి వ్రాసుకొను విన్నపము.

అయ్యా!

విషయం :- సినిమా యాక్టర్ మంచు మోహన్‌బాబు సినిమా యాక్టర్ సౌందర్య, ఆమె తమ్ముడు అమర్నాద్‌లను హెలికాప్టర్ ప్రమాదంలో హత్య చేయించిన విషయమై తగు చర్యలు తీసుకొనుట గురించి.

నేను అనగా ఎదురుగట్ల చిట్టిమల్లు, తండ్రి : చిన్నసాయిలు (లేటు), నివాసం : సత్యనారాయణపురం, ఏదులాపురం జి.పి., ఖమ్మం (రూరల్) మండలం, ఖమ్మం జిల్లా. సినిమా యాక్టర్ సౌందర్య గారి జల్‌పల్లి, శంశాబాద్, హైద్రాబాద్‌లో ఉన్న 6 ఎకరముల గెస్ట్‌హౌస్ సౌందర్యగారిని విక్రయించమని మంచు మోహన్‌బాబు గారు అడగగా, సినిమా యాక్టర్ సౌందర్య మరియు ఆమె తమ్ముడు అమర్నాద్ నిరాకరించారు అని కక్ష్య పెంచుకున్న మంచు మోహన్‌బాబు

ది. 17, ఏప్రిల్ 2004 న బెంగుళూరు నుండి తెలంగాణకు పార్టీ ప్రచారానికి హెలికాప్టర్‌లో సినిమా యాక్టర్ సౌందర్య, ఆమె తమ్ముడు అమర్నాద్ వస్తున్న క్రమంలో ఇద్దరిని సాక్ష్యాలు దొరకకుండా హెలికాప్టర్ ప్రమాదంలో హత్య చేయించాడు. ఆ తర్వాత జల్‌పల్లిలో ఉన్న 6 ఎకరముల గెస్ట్‌హౌజ్ అక్రమంగా అనుభవిస్తున్నాడు. జల్‌పల్లి, మంచు టౌన్‌లో ఉన్న గెస్ట్‌హౌస్‌ని గవర్నమెంట్‌కు స్వాధీనం చేయాలని, అనాధ ఆశ్రమం కాని, అలాగే మిలిటరీ సోదరులకు గాని, పోలీస్‌లకు గాని, మీడియా మిత్రులకు కాని, సినిమా యాక్టర్ సౌందర్య గారి జల్‌పల్లి ఉన్న 6 ఎకరముల గెస్ట్‌హౌజ్‌ని ఇవ్వాలని కోరుతున్నాను.

అలాగే మంచు మోహన్‌బాబు గారి చిన్న కుమారుడైన మంచు మనోజ్ గారికి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. అలాగే మంచు మోహన్‌బాబుపై తగు చర్యలు తీసుకుని గెస్ట్‌హౌజ్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుచున్నాను.

గమనిక :- మంచు మోహన్‌బాబు ద్వారా నాకు ప్రాణహాని ఉన్నది. తగు ప్రాణ రక్షణ కల్పించగలరని ప్రార్థన.

ఇట్లు
తమ విధేయుడు
(ఎదురుగట్ల చిట్టిమల్లు)
సత్యనారాయణపురం, ఏదులాపురం
జి.పి., ఖమ్మం (రూరల్) మండలం,
ఖమ్మం జిల్లా. సెల్ : 9951402478

సినిమా యాక్టర్ మంచు మోహన్‌బాబు
జల్‌పల్లి, మంచు టౌన్,
శంశాబాద్, హైద్రాబాద్.

RECEIVED
INWARD SECTION
COLLECTOR'S OFFICE
KHAMMAM

### సౌందర్య మరణం
### మళ్లీ తెరపైకి కొత్త ఆరోపణలు

ఖమ్మం జిల్లా రూరల్ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఎదురుగట్ల చిట్టిబాబు అనే వ్యక్తి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ సంచలన ఆరోపణలు చేశారు. ఆయన తన లేఖలో సినీ నటుడు మంచు మోహన్ బాబు నటి సౌందర్య మరియు ఆమె సోదరుడు అమర్నాథ్‌ను హత్య చేయించాడని, ఆయనపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాదు, మోహన్ బాబు వల్ల తనకు ప్రాణహాని ఉందని, తగిన భద్రత కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు.

### జల్‌పల్లిలోని గెస్ట్ హౌజ్ వివాదం

చిట్టిబాబు ఫిర్యాదు ప్రకారం, నటి సౌందర్యకు శంషాబాద్, జల్‌పల్లిలో ఆరు ఎకరాల గెస్ట్ హౌజ్ ఉన్నట్లు తెలుస్తోంది. ఆ గెస్ట్ హౌజ్‌ను మోహన్ బాబు కొనుగోలు చేయాలని కోరగా, సౌందర్య, ఆమె సోదరుడు అమర్నాథ్ స్పష్టంగా తిరస్కరించారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. దీనితో కక్ష పెంచుకున్న మోహన్ బాబు, బెంగుళూరు నుంచి తెలంగాణకు హెలికాప్టర్‌లో వెళ్తున్న సమయంలో ప్రమాదం అనే ముసుగులో హత్య చేయించాడని చిట్టిబాబు లేఖలో ఆరోపించారు.

### గెస్ట్ హౌజ్‌ను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్

లేఖలో మరో కీలక అంశం ఏమిటంటే, ప్రస్తుతం ఆ ఆరు ఎకరాల గెస్ట్ హౌజ్‌ను మోహన్ బాబు అక్రమంగా అనుభవిస్తున్నాడని, ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంచు కుటుంబానికి చెందిన ఆస్తుల విషయంలో అనేక అనుమానాస్పద అంశాలు ఉన్నాయని, వీటిపై సంక్షిప్తంగా కాకుండా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలన్న హితవు

ఈ వివాదంలో మరో ఆసక్తికర కోణం ఏమిటంటే, మోహన్ బాబు చిన్న కుమారుడు మంచు మనోజ్‌కు న్యాయం చేయాలని లేఖలో చిట్టిబాబు స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న లేఖ

ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మోహన్ బాబు, సౌందర్య మరణం, గెస్ట్ హౌజ్ వివాదంపై ఇప్పటికే అనేక కథనాలు వినిపించినప్పటికీ, ఇంత నేరుగా ఓ వ్యక్తి ఆరోపణలు చేయడం, అధికారులకు ఫిర్యాదు చేయడం ముదిరిన వివాదంగా మారింది. ప్రస్తుతం ఈ ఆరోపణలపై మోహన్ బాబు స్పందించాల్సి ఉంది. అలాగే, ప్రభుత్వం, చట్టపరమైన సంస్థలు ఈ ఫిర్యాదుపై ఏమాత్రం స్పందిస్తాయో వేచి చూడాల్సి ఉంది.

# విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ సేవలు అందించాలి

**ఖమ్మం, మార్చి -10: మహా:** విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. లో రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సర్వీస్ అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు చేయాల్సిన విధులు, బాధ్యతలను పక్కాగా నిర్వహించేందుకు శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, రెవెన్యూ శాఖలో నిష్ణాతులైన ట్రైనర్లు అందించే రెండు రోజుల పాటు శిక్షణను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలకు సేవలు అందించే సమయంలో మనం చేయాల్సిన ప్రతి పనికి ఖచ్చితమైన రూల్ పొజిషన్ ఫాలో కావాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు, వివిధ పనుల కోసం జారీ చేసే మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మన విధి నిర్వహణతో ప్రజలకు ఏ విధంగా సహాయం అందిస్తామనే ధోరణిలో మన ఆలోచనలు ఉండాలని, ప్రజలతో మమేకం అవుతూ పనిచేసే రెవెన్యూ శాఖ చాలా కీలకమైందని, 250 సంవత్సరాల చరిత్ర మన శాఖకు ఉందని, అందరికంటే అధికంగా ఫోకస్ మనపై ఉంటుందని అన్నారు.



# పాఠశాల గోడల మధ్య నిన్ను నీవు వెతుక్కో

**ఖమ్మం - మహా:** ఖమ్మంలోని ఒక ప్రముఖ పాఠశాల. పిల్లలు ఉదయాన్నే బ్యాగులు మోసుకుని అలా స్కూల్ గేటు దాటి లోపలికి ప్రవేశిస్తారు. ఒక్కొక్కరూ ఒక్కో కలతో స్కూల్‌లో అడుగు పెడతారు. కానీ విద్యా మందిరంగా ఉండాల్సిన ఆ స్థలం వాస్తవానికి వ్యాపార కేంద్రంగా మారిందని అక్కడి ఒక చిన్నారి అనుభవమే చెప్పాలి.

### ఒక తండ్రి కలలు, ఒక చిన్నారి కథ

ఆదిత్య, నాలుగో తరగతి బాలుడు. అతడి తండ్రి మోహన్ తన కొడుకు మంచి భవిష్యత్తు కోసం తపిస్తున్నాడు. పిల్లల చదువు అంటేనే జీవితం అని నమ్మి, కష్టపడి సంపాదిస్తూ ఫీజు కట్టాడు. కానీ రోజులు గడిచే కొద్దీ అతడికి ఒక అనుమానం వచ్చేదినా కొడుకు నిజంగా చదువు నేర్చుకుంటున్నాడా? లేక కేవలం మార్కులకోసం స్కూల్ మంత్రాన్ని జపిస్తున్నాడా?

ఒకరోజు ఇంటికొచ్చిన ఆదిత్య చేతిలో పరీక్షల ఫలితాలు. మార్కులు అద్భుతంగా ఉన్నాయి! మోహన్ ఆనందపడ్డాడు. కానీ ఆనందం కంటే ఆశ్చర్యం ఎక్కువ. ఎందుకంటే ఇంతకు ముందు చదువులో వెనుకబడి ఉన్నా, ఒక్కసారిగా మంచి మార్కులు ఎలా తెచ్చాడో అర్థం కావడం లేదు. "బాబు, నువ్వు అద్భుతంగా రాశావుగా! ఒక్కసారి నీ ప్రశ్నపత్రాలు చూపించు!" అన్నాడు మోహన్.

ఆదిత్య ప్రశ్నపత్రాలు తీసుకుని ఇచ్చాడు. తండ్రి ఒక్కొక్క ప్రశ్నను తీసుకుని బిడ్డను పరీక్షించసాగాడు. కానీ ఆశ్చర్యం! ఆదిత్య సమాధానాలు చెప్పలేకపోయాడు. "ఇన్ని మార్కులు ఎలా తెచ్చావు బాబు?" తండ్రి ప్రశ్నించగా, ఆదిత్య నిశ్శబ్దంగా తల వంచుకున్నాడు.

### చదువు... లేదా ఆట?

మోహన్‌కు కంగారు వేసింది. స్కూల్‌కి వెళ్లి విచారణ చేయాలనుకున్నాడు. అప్పటికే మరో సమస్య తలెత్తింది. స్కూల్ నుంచి భార్గవి మేడం ఫోన్ చేసి ఫీజు గురించి అడిగారు. మోహన్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు.

"మేడం, నా బాబు ఇంకా చదువులో పట్టు సంపాదించలేదు. మీరు నాణ్యమైన విద్యను అందించాలి. చదివే స్థాయిలో లేని వాడికి ఫీజు ఎలా కడతాను?" అయితే, స్కూల్ యాజమాన్యం ఇచ్చిన సమాధానం హృదయాన్ని కుదిపేసింది. "మీరు ఇప్పుడే ఫీజు కట్టాలి. లేకపోతే మీ బాబుని స్కూల్‌కు పంపించవద్దు."

మోహన్ మౌనంగా నిలబడ్డాడు. తన చిన్నారి కోసం మంచి చదువు ఆశించి స్కూల్‌లో చేర్పించాడు. కానీ ఇక్కడ చదువు కన్నా ఫీజు ముఖ్యమా? పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన పాఠశాలలు డబ్బు కోసమే పని చేస్తున్నాయా?

### విద్యకు విలువ ఉందా, డబ్బుకేనా?

ఈ కథ ఆదిత్య తండ్రి మోహన్ మాత్రమే కాదు, సమాజంలోని ఎంతోమంది తల్లిదండ్రుల హృదయాన్ని ప్రతిబింబిస్తుంది. పిల్లల చదువుకు విలువ లేక, మార్కుల కోసం స్కూల్‌లు నాటకాలు ఆడితే, గెలిచేది ఎవరు? ఓడిపోయేది ఎవరు? విద్యార్థులు నిజమైన విద్యను పొందేలా పాఠశాలలు కృషి చేయాలా, లేక తల్లిదండ్రుల ఖర్చుల మీదనే స్కూల్‌లు తమ ఆదాయాన్ని పెంచుకోవాలా? ఈ ప్రశ్నలకి సమాజమే సమాధానం వెతకాలి. పిల్లల భవిష్యత్తు మార్కుల కాపీ పుస్తకాల్లో కాకుండా, వారిలో నిజమైన విజ్ఞానాన్ని పెంచడంలో ఉండాలి. లేకపోతే స్కూల్ గోడల మధ్య తల్లిదండ్రుల కలలు బంధించబడి, పిల్లల భవిష్యత్తు మరుగున పడిపోతుంది.

( ఖమ్మంలోని ఓ ప్రముఖ పాఠశాలలో జరిగిన యదార్థ సంఘటన ఇది. )

FOLLOW: @ANNTELUGU
11-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక



# సత్తుపల్లి సమగ్ర అభివృద్ధికి 577 కోట్లు

## పామాయిల్ ఫ్యాక్టరీకి 240 కోట్లు

- సమగ్ర పాఠశాల అభివృద్ధికి 200 కోట్లు
- రహదారుల నిర్మాణంకు 125 కోట్లు
- మౌలిక సదుపాయాలకు పెద్ద పీట
- భూ నిర్వాసితులకు 17 కోట్లు
- మీడియా సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశగా మన్నికైన అడుగులు వేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సత్తుపల్లి నియోజకవర్గానికి విస్తృత స్థాయిలో నిధులు కేటాయించారని శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు వెల్లడించారు. పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, నియోజకవర్గానికి ఇప్పటికే మంజూరైన నిధుల వివరాలను ప్రగతిశీల దృక్పథంతో ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఏ పార్టీకి సంబంధించినదో కాదు, ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పాలనలో ప్రతి నియోజకవర్గానికి సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు.

సత్తుపల్లి - మహా

### పామాయిల్ పరిశ్రమతో
### అక్షయ ఆదాయం 240 కోట్లు

రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదని, ఈ క్రమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు మండలం కల్లూరుగూడెంలో నూతన పామాయిల్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి ?240 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానిక రైతులకు అధిక ప్రయోజనం కలుగుతుందని, కొత్త ఉపాధి అవకాశాలు కూడా సృష్టించబడతాయని పేర్కొన్నారు.

### ప్రత్యేక సమగ్ర
### పాఠశాలకు 200 కోటు

సత్తుపల్లి నియోజకవర్గ విద్యా వ్యవస్థను సమర్థంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ?200 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. సమగ్ర పాఠశాల రూపంలో విశాలమైన విద్యా స్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇది స్థానిక విద్యార్థులకు ప్రగతిశీల విద్యను అందించడంతో పాటు ఆధునిక సాంకేతికతను, మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. భూ నిర్వాసితుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకున్నదని, యతలకుంట సీతారామ ప్రాజెక్ట్ నిర్వాసితులకు ?15 కోట్లు, రేజర్ల భూ నిర్వాసితులకు ?2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. భూ నిర్వాసితులకు న్యాయం చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్న విషయం మరోసారి రూఢీ అయిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

### రోడ్లు, మౌలిక సదుపాయాల కోసం 125 కోట్లు

సత్తుపల్లి నియోజకవర్గ రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ?125 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగా, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా ?24 కోట్లు, ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ?30 కోట్లు, సి ఆర్ ఆర్ బిటుమిన్ రహదారుల కోసం ?40 కోట్లు, ఎం ఆర్ ఆర్ బిటుమిన్ రహదారులకు ?15 కోట్లు, ఏస్ డి ఎఫ్ సీసీ రహదారులకు ?10 కోట్లు, సి ఎస్ ఆర్ సీసీ రహదారులకు ?4 కోట్లు, డి ఎం ఎఫ్ టీ సీసీ రహదారులకు ?22 కోట్లు మంజూరయ్యాయని వివరించారు.సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి రూపంలో వెలకట్టలేని బహుమతిని అందించిందని, ఈ నిధులతో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండలాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, మహిళా నేతలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**వేంసూరు , మార్చి 10 , మహా:** వేంసూరు మండలం చిన్న మల్లెల (నాయుకులగూడెం) గ్రామంలో పేదల గృహ నిర్మాణానికి నూతనదిశగా తొలి అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన చిన్న మల్లెల గ్రామంలో ఇందిరమ్మ మోడరన్ ఇల్లు నిర్మాణానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి గ్రామస్థులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పేదల ఇంటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. 6 గ్యారంటీ పథకాలు మాత్రమే కాకుండా, ప్రజలకు అదనపు కొత్త పథకాలూ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఆటో ప్రమాదం



**సత్తుపల్లి - మహా:** సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన 10 మంది ఉపాధి కూలీలు పని నిమిత్తం ఆటోలో ప్రయా ణిస్తుండగా, తామర చెరువు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాస్పిటల్‌కు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ అధికారులను ఆదేశించారు. కూలీల కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ప్రమాద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని నాయకులు తెలిపారు.

## రైతు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చొరవ



**ఖమ్మం - మహా:** ఖమ్మం రూరల్ మండలంలోని పలువురు రైతులు తమ సమస్యలను ఎమ్మెల్సీ , ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన ఇవే విషయాలను జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలపై చర్చించి, వీటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు నేరుగా కలెక్టర్‌కు తమ సమస్యలను వివరించే అవకాశం కల్పించిన తాతా మధుసూదన్, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు.

## చలివేంద్రం ప్రారంభించడం అభినందనీయం


**నేలకొండపల్లి, మార్చి 10 మహా:** వేసవి తాపం నుండి ప్రజలు ఉపశమనం పొందేందుకు చలివేంద్రం ప్రారంభించుకోవడం అభినందనీయమని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని కూసుమంచి రోడ్డులో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా సిపిఐ(ఎం) సానుభూతిపరురాలు అమరజీవి మాటూరి సుగుణమ్మ పేరుతో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీఎంఎస్ డైరెక్టర్ పైనంపల్లి సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు బండి రమేష్ తో కలిసి ప్రారంభించారు.

## స్వాతంత్ర సమరయోధుడు జగ్గయ్య మృతి



**నేలకొండపల్లి, మార్చి 10 మహా:** మండలం లోని ఆరెగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు కొమ్మినేని జగ్గయ్య (86) చికిత్స పొందుతూ మృతి చెందాడు. నేలకొండపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం లో ప్రధమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్ తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడు కు భార్య. ఇరువురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేశారు. ఇప్పటికీ అనేక మందికి సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. ఆయన మృతదేహం ను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ వడ్డె జగన్, మాజీ ఎంపీటీసీ మార్తి సైదయ్య, కాంగ్రెస్ నాయకులు కె. భాస్కర్ రావు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## అసంపూర్తి పనులతో రైతులు అవస్థలు



**నేలకొండపల్లి, మార్చి 10 మహా:** మండలంలోని భైరవునిపల్లి గ్రామం నుంచి తిరుమలపురం గ్రామ శివారు వరుకు బిట్ రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచాయి అని భాదిత రైతులు సోమవారం స్థానిక ప్రజావాణి లో రైతులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ..భైరవునిపల్లి గ్రామం నుంచి తిరుమలపురం గ్రామ శివారు వరుకు 3కి.మీ రోడ్డు పనులు మొదలుపెట్టి కంకర పోసి తార్ వేయకుండా జాప్యం చేస్తున్నారు అని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని రోడ్ పనులు, పంట కాలువ పనులు ను జరిపించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కనకబండి సీతారాములు, గండు సైదులు,బాలిన కృష్ణంరాజు,బాలేబోయిన వేంకటేశ్వర్లు,బాలిన పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా సాగునీరు అందించాలి



**నేలకొండపల్లి, మార్చి 10 మహా:** పాలేరు పాత కాలువ, మంగాపురం మేజర్ కాలువల ద్వారా అందించే సాగునీటి సరఫరాలో వారబందీ విధానాన్ని రద్దు చేసి నిరంతరాయంగా నీటిని అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి ఎన్ఎస్పి కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏఈ నరేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలేరు పాత కాలువకు వారబందీ విధానంలో సాగునీటి సరఫరా చేయడం వలన మండలంలోని మోటాపురం, రాజేశ్వరపురం, చెన్నారం, సుర్దేపల్లి, మంగ్రాజుపల్లి, బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటలకు నీరందక నిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వారబందీ విధానంతో కాలువ తూముల వద్ద ఉన్న పొలాలకు మాత్రమే కొంతమేర నీరందుతుందని చివరి భూములకు నీరందక పంటలు ఎండిపోతుండడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు రచ్చ నరసింహారావు, పార్టీ నాయకులు బెల్లం లక్ష్మీ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, కూరపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు హజరు కానీ పలు శాఖల అధికారులు!

నేలకొండపల్లి, మార్చి 10 మహా: ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మండల స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ ఇక్కడ అపహాస్యం చేస్తున్నారు...తమకు సంబంధం లేదన్నట్లుగా గ్రీవెన్స్ వైపు కన్నెత్తికూడ చూడటం లేదు...దీంతో మండల అధికారులు కూడ మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. మరి కొంత మంది అధికారులు తమ కింద సిబ్బందిని పంపించి చేతులు దులుపుకుంటున్నారు...స్థానిక తహశీల్ కార్యాలయంలో ప్రతీ సోమవారం జరిగే గ్రీవెన్స్ మండల ప్రజలను వెక్కిరిస్తుంది. కారణం ప్రభుత్వం కు జరిగే గ్రీవెన్స్ మండల ప్రజలను వెక్కిరిస్తుంది. కారణం ప్రభుత్వం కు చెందిన అన్ని శాఖల అధికారులు హజరు కాకపోవటం. కేవలం తహశీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయ, ట్రాన్స్కో, ఐసీడీఎస్ మండల స్థాయి అధికారులు మాత్రమే హజరువుతున్నారు.



# ప్రజా సమస్యలపై సర్వేలు

### 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు

### మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 10, మహా:** ప్రజా సమస్యలపై ఈ నెల 10 నుండి 20 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నామని, మార్చి 20 నుండి 30 వరకు ఆయా మండల, ము న్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తున్నా ఇంతవరకూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాలు రేషన్ కార్డు లేకపోవడంతో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదన్నారు. రుణమాఫీ నాలుగు ధఫాలుగా చేసినా ఇంకా పూర్తి కాలేదన్నారు. రైతుభరోసాది అదేపరిస్థితి అన్నారు. భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12 వేలరూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయడానికి ఉపాధి హామీ పనులకు లింక్ పెట్టడం వల్ల చాలా మంది నష్టపోనున్నారన్నారు. 18 ఏళ్లు నిండిన మహిళలకు 2500 రూపాయల పథకం ఇంకా ప్రారంభంకాలేదన్నారు. కౌలు రైతులకూ భరోసా ఇస్తామని చెప్పారే తప్ప అమలుకుపూనుకోలేదన్నారు. సన్న రకాల బోనస్ ఇంకా పెండింగ్‌లో చాలా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని చెబుతున్నారే తప్ప ఎక్కడా ఇళ్లనిర్మాణాలు ప్రారంభం కాలేదన్నారు. ఆరుగ్యారంటీల అమలు కోసం రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికి వెళ్లి సిపిఎం కార్యకర్తలు సర్వే చేయనున్నారని తెలిపారు. సోమవారం నుండి 20వ తేదీ వరకు సర్వే జరుగుతుందని, అనంతరం 20 నుండి 30 వరకు మండల, మున్సిపల్ కేంద్రాల్లో ఆందోళనలు జరుగతాయన్నారు. భూభారతి బిల్లును అమలు చేసి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. రఘునాధపాలెం మండలం శివాయిగూడెం కాలనీలోని పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. 2012లో 3 వేల మందికి అక్కడ పట్టాలు ఇచ్చారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాటి పట్టాలను రద్దు చేయాలని చూడగా ఆందోళనలు చేశామన్నారు. ఇల్లు కట్టని వారి పట్టాలు రద్దు చేస్తామని అధికారులు చెబుతున్నారని, ఇంకా 900 మంది ఇల్లు కట్టుకోలేదని అన్నారు. వీరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఓపి సేవలకే పరిమితమైన ఏరియా ఆసుపత్రి

- వైద్యులు, సిబ్బందిని వెంటనే నియమించాలి
- మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబురావు
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సిపిఐఎం బృందం



**మహా భద్రాచలం:** నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం లో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం బాబురావు కోరారు. సోమవారం బాబురావు నేతృత్వంలో సిపిఐ ఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయం పై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరటిండెంట్ ముదిగొండ రామకృష్ణతో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన పరికరాలు,సిబ్బంది కొరత తదితర అంశాలపై చర్చించారు. భద్రాచలం ఆసుపత్రి నాలుగు రాష్ట్రాల అంతర్రాష్ట్ర ఆసుపత్రిగా ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గఢ్ ,తెలంగాణ, రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా గిరిజన ప్రాంతమైనందున ఎక్కువ మంది గిరిజనులు పేదలు బలహీన వర్గాలకు సంబంధించిన వారు ఈ ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. గతంలో ఈ హాస్పటల్ కేవలం 30 పడకలతో నిర్మించి ఉండగా ఆనాడు ఎమ్మెల్యేగా పనిచేసినటువంటి కుంజా బుజ్జి దానిని వంద పడకల ఆసుపత్రిగా రూపొందించారని, ఆ తరువాత తాను ఎంపీగా పనిచేసిన కాలంలో తన నిధులతో ఐసీయూ బ్లాక్ నీ ఏర్పాటు చేయటం జరిగినదని, ఎమ్మెల్యేగా సున్నం రాజయ్య పట్టుబట్టి 200 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయించడం జరిగినదని గుర్తు చేశారు. ఎంబీ నర్సారెడ్డి, బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు, వైవి రామారావు, పి సంతోష్ ,పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదాలకు నాణ్యమైన సేవలు



**ఖమ్మం, మార్చ్ 10, మహా:** విద్యుత్ వినియోగ దారులకు నాణ్యమైన సేవలందించడ మే కాకుండా విద్యుత్ ప్రమా దాలను పూర్తిగా నిర్మూలిం చే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు. జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా డివిజనల్ ఇంజినీర్లు, టెక్నికల్, సేఫ్టీ అధికారులతో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రైతులు, వినియోగదారులు స్వయంగా విద్యుత్ పనులు చేయకుండా అధికారులను సంప్రదించాలని సూచించారు. తెగిపడిన లేదా తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను తాకకూడదని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇంటి వైరింగ్ నాణ్యంగా లేకపోవడం, నాసిరకం విద్యుత్ పరికరాల వినియోగం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని తెలిపారు. ఇంటి ముందు రేకులు, జి.ఐ. దండెలకు విద్యుత్ వైర్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




# దరఖాస్తులను అదే రోజు పరిష్కరించాలి

**అధికారులకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు**

**ఖమ్మం , మార్చి 10 , మహా:** ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలని, ఒకసారి వచ్చిన దరఖాస్తుదారు మరలా తిరిగి రాకుండా అదే రోజు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంటి పన్ను పెరిగిందన్న ఫిర్యాదులు: టేకులపల్లి శ్రీ లక్ష్మీ నగర్, శ్రీరామ్ నగర్, శ్రీనగర్ కాలనీల నుంచి వచ్చిన పలు దరఖాస్తుల్లో ఇంటి పన్ను ఎక్కువగా వసూలు అవుతోందని ఫిర్యాదులు రావడంతో, పన్ను పెరిగిన కారణాన్ని పరిశీలించి, సమస్యను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఇంటి నంబరు కోరిన దరఖాస్తుదారు: జగ్జీవన్ రావు కాలనీకి చెందిన ఓ నివాసి తమ ఇంటికి ఇంటి నంబరు మంజూరు చేయాలంటూ ప్రజావాణిలో అర్జీ ఇవ్వగా, వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులను మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. 45వ డివిజన్‌లో డ్రైనేజీ సమస్య: షాపుల యజమానులు సైడ్ కాలువల్లో చెత్త వేయడంతో నీరు నిల్వ ఉంటోందన్న కంప్లైంట్ రావడంతో, తక్షణమే పరిశీలించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సానిటరీ సూపర్వైజర్‌ను కమిషనర్ ఆదేశించారు. తక్షణ చర్యల్లో భాగంగా ఆ సమస్యను అదే రోజు పరిష్కరించడం జరిగింది.

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ప్రత్యేక కౌంటర్లు

పౌరుల నుంచి లేఔట్ రెగ్యులర్టైజేషన్ (ఎల్ఆర్ఎస్) కు సంబంధించి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు రావడంతో, మరిన్ని కౌంటర్లు ఏర్పాటు చేసి, అవసరమైన ఉద్యోగులను నియమించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. వెంటనే స్పందించిన అధికారులు కొత్త కౌంటర్లు ఏర్పాటు చేసి, పౌరులకు తగిన మార్గదర్శకాలు అందించేలా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు.

### ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పకుండా హాజరుకావాలి

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని విభాగాధిపతులు (హెచ్వోడీలు) తప్పనిసరిగా హాజరు కావాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను వెంటనే స్వీకరించి, వాటికి పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై మున్సిపల్ యంత్రాంగం మరింత ప్రతిస్పంద నాత్మకంగా పని చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలందిం చేందుకు అందరూ కృషి చేయాలని కమిషనర్ సూచిం చారు.

## ఆదివాసి కొండ రెడ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



**మహా భద్రాచలం:** జిల్లాలో నివశిస్తున్న కొండరెడ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలని, కొండరెడ్లు సాగు భూములకు సాగు నీరు అందించాలని కోరుతూ ఆదివాసి కొండరెడ్ల సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐ టి డి ఏ ప్రాజక్ట్ అధికారికి బి రాహుల్ కి వినతి పత్రం అందజేశారు . స్పందించిన ప్రాజక్ట్ అధికారి కొండరెడ్లకు తప్పకుండ ఇందిరమ్మ ఇళ్లు మంజురు చేస్తామని , సాగు భూములకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు . ఈ సందర్బంగా ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అద్యక్షులు ముర్ల రమేష్ మాట్లడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కొండరెడ్ల సమస్యలు పరిష్కరించటంలో అన్ని ప్రభుత్వాలు పుర్తిగా విఫలం అయ్యాయి అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో కొండరెడ్ల మౌళిక సమస్యలు పరిష్కరించటానికి ప్రణాలిక రూపొందించాలని డిమండ్ చేసారు . ఈ కార్యక్రంలో యాట్ల మహేష్ రెడ్డి , ఉమ్మలా బాబురెడ్డి , చిప్పల వెంకన్న బాబురెడ్డి , యాట్ల రమేష్ రెడ్డి , బొల్లు సీతమ్మ , చిప్పల యశోద , శ్రీనివాస రెడ్డి , సోమిరెడ్డి , ప్రసాద రెడ్డి , రాములమ్మ , చెల్లమ్మ , వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## రామయ్య సేవలో గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు



**మహా భద్రాచలం:** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ, గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు భద్రాద్రి రామయ్యను కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .వీరికి ఆలయ అధికారులతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ, ట్రెజరర్ పడిగ నరసింహారావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ భాషా స్వాగతం పలికారు.

## నేటి మంత్రి పర్యటన ను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, మార్చి 10 మహా :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన ను విజయవంతం చేయాలని క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన మండల నాయకులతో పర్యటన గురించి చర్చించారు. మండలం లోని అనాసాగారం, సదాశివాపురం, నేలకొండపల్లి, చెరువుమాధారం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, చెన్నారం, మోటాపురం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, యవజన నాయకులు గుండా లిబ్రహ్మం, కడియాల నరేష్‌లు కార్యాలయంలో కలిసి వివిధ సమస్యలను వివరించారు.

## రైల్వే బోర్డు చైర్మన్‌తో ఎంపీ వద్దిరాజు భేటీ



**ఖమ్మం, మార్చి, 10 :మహా:** ఖమ్మం జిల్లాకు సంబంధించిన పలు పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, ఇతర సమస్యలపై రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఢిల్లీలోని రైల్ నిలయంలో జరిగిన ఈ భేటీలో ఎంపీ రవిచంద్ర రైల్వే సమస్యలను ప్రస్తావించారు. పలు స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు.. కొత్త ప్లాట్ ఫాం లను విస్తరించడం, కోవిడ్ కు ముందు రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణ, అదనపు హాల్టింగ్ లు, కొత్త రైళ్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలపై బోర్డు చైర్మన్ తో చర్చించారు. ఎంపీ రవిచంద్ర ప్రస్తావించిన సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని బోర్డు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఆయన బోర్డు చైర్మన్ కు విజ్ఞాపన అందజేశారు.



## యర్రగుంటపాడు గ్రామ అభివృద్ధికి కొత్త దశ


**వేంసూరు, మార్చ్ 10, మహా:** వేంసూరు మండలం యర్రగుంటపాడు గ్రామంలో ఎస్‌టి ఉప ప్రణాళిక నిధుల ద్వారా ?94 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్‌సి, ఎస్‌టి ఉప ప్రణాళిక కింద మొత్తం ?23.81 కోట్ల నిధులతో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సత్తుపల్లి నియోజక వర్గానికి సమగ్ర విద్యా విధానాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ?200 కోట్ల నిధులతో సమగ్ర పాఠశాల నిర్మాణానికి మంజూరు చేయడం పట్ల, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యర్రగుంటపాడు గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడంతోపాటు, మరిన్ని నూతన పథకాలను ప్రవేశపెట్టే దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు దోమ ఆనంద్ బాబు, తహసీల్దారు, మండల అభివృద్ధి అధికారి, ప్రత్యేక అధికారి, గ్రామీణ మౌలిక సదుపాయాల శాఖ అధికారులు, వేంసూరు మండల, యర్రగుంటపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## కులదురాంకార హత్యపై తీర్పు హర్షనీయం



**కారేపల్లి, మహా:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో దోషులకు కోర్టు ఉరి, జీవితఖైదు విధిస్తూ తీర్పు వెలువరించటం హర్షనీయమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరారవు అన్నారు. సోమవారం కారేపల్లిలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో అమృతను ప్రణయ్ కులాంతక వివాహం చేసుకోవటంతో జీర్ణించుకోలేని అమృత తండ్రి మారుతిరావు అలుడ్కెన ప్రణయ్‌ను హత్య చేయటానికి సుఫారీ గ్యాంగ్‌కు అప్పగించి హత్య చేయించాడన్నారు. ఈ హత్యలో పాలుపంచుకున్న రెండోవ ముద్దాయికి ఉరి శిక్ష, మిగితా వారికి యావజ్జీవ శిక్ష విధించటంతో కులదురాంకారులకు చెప్పపెట్టువంటిదన్నారు. ఈకార్యక్రమంలో వ్యకాస నాయకులు యనమనగండ్ల రవి, గిరిజన సంఘం నాయకులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్, బానోత్ బన్సీలాల్ కెవిపిఎస్ నాయకులు ఎజ్జు రత్నం, తలారి దేవ ప్రకాష్, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, సురబాక ధనమ్మ తదితరులు ఉన్నారు.

## మెడిసిన్ సీటు సాధించిన ప్రియాంక




**నేలకొండపల్లి, మార్చి 10 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురతండా కు చెందిన ధనావత్ ప్రియాంక మెడికల్ పీజీ సీటు ను సాధించింది. మారుమూల గ్రామానికి చెందిన ప్రియాంక తండ్రి వెంకటేశ్వర్లు ప్రభుత్వ టీచర్ గా పని చేస్తున్నారు. ఖమ్మం లోని కేంద్రీయ విద్యాలయం లో విద్య ను అభ్యసించారు. ఏపీలోని విజయవాడ లో సిద్దార్ధ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసింది. ఇటీవల జరిగిన పరీక్షలలో ఆల్ ఇండియా స్థాయి లో 69 వేల ర్యాంకు ను సాధించింది. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపూరి మెడికల్ కాలేజీలో ఎండీ, ఎంఎస్. గైనకాలాజిస్ట్ పీజీ సీటు సాధించింది. గిరిజన తండా కు చెందిన ప్రియాంక ప్రభుత్వ సీటు ను సాధించటం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు!



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..

**కూసుమంచి ,మార్చి 10, మహా:** ఎన్ని ఏళ్ళు గడిచినా పాఠశాల్లోనీ విద్యార్థి దశ మళ్ళీ తిరిగి రానిది.. కానీ నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడానికి ఇటీవల కాలంలో గెట్ టుగెదర్ (ఆత్మీయ సమ్మేళనం) వంటివి ప్లాన్ చేస్తున్నారు పూర్వ విద్యార్థులు.. కలిసి చదువుకున్నారు పదవ తరగతి పూర్తి చేసుకుని పాతికేళ్ళు అయింది.. వివిధ వృత్తుల్లో స్థిరపడ్డారు.. పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోటుకు చేరి చిన్ననాటి స్నేహాన్ని , అల్లరిని , పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.. కూసుమంచి మండలం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివి పాతికేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా నాటి పూర్వ విద్యార్థులందరూ ఆదివారం ఓ చోట కలిశారు.. ఈ ఆత్మీయ సమ్మేళనానికి కూసుమంచి వేదిక అయింది .. ఈ సందర్భంగా వారు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా పలకరించున్నారు.. అందరూ కలిసి ఆట పాటలతో సందడి చేశారు..అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. చాలా సంవత్సరాల తర్వాత అందరూ కలవడంతో చివరిగా తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి అందరూ కలిసి గ్రూపుగా ఫోటో తీసుకున్నారు..

## ఉచిత సేవింగ్ బ్యాంక్స్ అకౌంట్స్

**బోనకల్,మార్చి10,మహా:** మండల పరిధి లోని రావినూతల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఎస్బిఐ బోనకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ బుక్స్ ను బ్రాంచ్ మేనేజర్ ఎం మల్లిక్, క్యాషియర్ హబీబ్ పాషా అందజేశారు,ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మల్లిక్ మాట్లాడుతూ ఈ ఖాతాలు విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడతాయని తెలిపారు,ఈ బ్యాంకు సిబ్బంది ఉపేందర్, హిందుజా, పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**ఖమ్మం - మహా:** సాంకేతిక రంగాల్లో పరి శోధన, ప్రాజెక్టులను రూపొం దించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన శాల నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు త యారు చేసిన ప్రయోగాలను ప్రద ర్శిం చారు. విద్యార్థులను ఎంతగానో ఆకట్టు కున్న వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భం గా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. ఉపాధ్యా యులు ఆసక్తి గల విద్యార్థులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే అద్భుత ఆవిష్కరణలు వెలుగులోకి తెచ్చే ఆవకాశం వుందనన్నారు. ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
10-3-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



# డైలీవేజ్ వర్కర్ల సమ్మె సైరన్

## వేతనాలు తగ్గింపుకు నిరసన.. మార్చ్ 17 నుండి డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె

**మహా భద్రాచలం:** డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గించటాన్ని నిరసిస్తూ మార్చి 17వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ప్రకటించింది. ఈ మేరకు ఐటీడీఏ పిఓ ని కలిసి సమ్మె నోటీసులు అందజేసారు . జీవో నెంబర్ 64 అమలు చేయడం ద్వారా ప్రస్తుతం వస్తున్న 26 వేల జీతం 11,700/-కు తగ్గిపోతుందని ఈ విషయంలో అనేకసార్లు మంత్రులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుండి స్పందన లేదని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వాలు జీతాలు పెంచాలి గాని జీతాలు తగ్గించటం చాలా అన్యాయమని సిఐటియు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది .30 సంవత్సరాలుగా అమలవుతున్న జిల్లా కలెక్టర్ కనీస వేతనాలు సర్కులర్ ఇప్పుడు అర్ధాంతరంగా ప్రభుత్వం అమలు చేయకుండా నిరాకరించడం దారుణమని నాయకులు పేర్కొన్నారు. వేతనాలు తగ్గించే ప్రక్రియను మానుకోవాలని, ట్రెజరీలో పెండింగ్లో ఉన్న బిల్లులను క్లియర్ చేయాలని, జిల్లా కలెక్టర్ సర్కులర్ ప్రకారమే ప్రస్తుతం వస్తున్న 26 వేల వేతనాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు . లేని యెడల మార్చి 17వ తేదీ నుంచి సమ్మె కొనసాగుతుందని సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐటియు తెలిపింది. మార్చి 11, 12 తేదీల్లో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలని, మార్చి 11, 12, 13 వ తేదీ వరకు అన్ని ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో వార్డెన్లకు ప్రధానోపాధ్యాయులకు సమ్మె నోటీసులు అందజేయాలని సిఐటియు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ నిర్ణయించింది. ఉన్న వేతనాలను రక్షించుకోవడం కోసం సమ్మెకు డైలీ వేజ్ వర్కర్లకు సిద్ధం కావాలని యూనియన్ పిలుపునిచ్చింది. పిఓను కలిసి సమ్మె నోటీసు అందజేసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి సిఐటియు డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్ యూనియన్ నాయకులు కౌసల్య, రాధా పద్మ, కుమారి, ముసలయ్య వజ్జా స్వామి, కృష్ణవేణి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం



**కామేపల్లి , మార్చి 10, మహా:** తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఆలయాల్లో పండితాపురంలోని శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం ప్రత్యేక స్థానం కలిగి ఉంది. పురాతన కాకతీయ కాలంలో నిర్మితమైన ఈ ఆలయంలో సంవత్సరానికి ఒక్కసారి జరుగే కళ్యాణ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక పరవశతను కలిగించే పవిత్ర కార్యక్రమంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈనెల 8వ తేది నుండి 11వ తేది వరకు జరుగు జాతర మహోత్సవాలు ఆదివారం అర్ధరాత్రి శ్రీ స్వామి వారి కళ్యాణంతో వైభవంగా ముగిశాయి. ఈ మహోత్సవాల్లో టి.పి.సి.సి కార్యదర్శి, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి రాగానే గ్రామ పెద్దలు, డి.సి.సి.బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఆలయ అర్చకులు, భక్తులు వీరికి మేళతాళాల మధ్య భక్తిపూర్వక స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరిస్తూ ఆలయ అభివృద్ధి పట్ల చర్చించారు.



# రైతు కష్టాన్ని కాల్చిన దుండగులు

### చేతి కికొచ్చే సమయానికి మట్టికరిచిన మిరప పంట
### 70 క్వింటాళ్ల మిరపకాయలు అగ్నికీలల్లో ఆహుతి

**భద్రాచలం - మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఓ అన్నదాత ఆరుగాలం కష్టం బూడిదగా మారిన విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొన్నగంటి పురుషోత్తం అనే రైతు నెత్తీరు చిందించి, తీవ్ర శ్రమతో పండించిన మిరపకాయల పంట ఒక్కరోజులోనే అగ్నికీలల్లో అహుతి అయిపోయింది. ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రైతు మిరప కల్లానికి నిప్పు పెట్టడంతో అతని కష్టఫలాన్ని అగ్నితీగలు మింగేశాయి. సుమారు 70 క్వింటాళ్ల మిరపకాయలు దగ్ధమవ్వగా, మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్ముకోవాల్సిన రైతుకు భవిష్యత్తు కనుమరుగైంది.

### కళ్లముందే కలలు బూడిదగా..

తన చేతులారా విత్తిన విత్తనాలు మొలకెత్తి, ప్రతి కాయను అమృతంగా పోషించి, ఎండలోనూ, వర్షంలోనూ నిద్రలేక రేయింబవళ్లు కష్టపడి, చివరికి అమ్మకానికి సిద్ధం చేసుకున్న పంట ఒక్కసారిగా అగ్నికి ఆహుతి కావడం ఆ కుటుంబాన్ని మళ్లీ కష్టాల్లోకి నెట్టింది. కళ్లముందే మంటలకేగిన మిరపకాయలను చూస్తూ రైతు కుటుంబం బోరున విలపించింది. చేతులు కాలాక నీళ్లు పట్టుకోవడం ఏమిటని, ఇప్పుడేం చేయాలో పాలుపోక అన్నదాత బాధతో విలవిలలాడుతున్నాడు.

### న్యాయం జరిగేనా?

ఈ దారుణ ఘటన రైతు మట్టికరిచిన పంటకే కాకుండా, వ్యవసాయ రంగానికే దారుణ మచ్చగా నిలుస్తోంది. నిప్పంటించిన వారు గుర్తు తెలియని దుండగులని చెబుతున్నా, ఆ చేతుల వెనుక అసలు కుట్ర ఎవరిది? రైతుకు న్యాయం జరిగేనా? ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా పాలకులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అన్నదాత కడుపు నిండాలంటే, అతడి కష్టం సఫలీకృతం కావాలంటే, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.


### పరిహారం తప్పనిసరి

రైతు పడే కష్టాన్ని పట్టించుకోని వ్యవస్థ, వ్యవసాయాన్ని ప్రోత్సహించని పాలకులు ఎప్పటికీ అభివృద్ధి చెందలేరు. ఆదుకునే వంతుగా ప్రభుత్వం రైతుకు తక్షణమే న్యాయం చేయాలి. కాలిపోయిన పంటకు తగిన పరిహారం అందించాలి. ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. న్యాయం జరగాలి, రైతుకు భరోసా కలగాలి! అప్పుడే వ్యవసాయం బతుకుతుంది, అన్నదాత నవ్వుతాడు!

# ఖమ్మం నగరంలో ప్రైవేట్ సైన్యం అల్లర్లు!

- రుణ బాదుడు - ఇంటిపై భీకర దాడి!
- మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన దుండగులు!
- ఏఎస్ఐ రాజ్యనాయక్ అనుచరుల దౌర్జన్యం!
- సీసీటీవీ దృశ్యాలు - పోలీసుల మౌనం!
- న్యాయం కోసం అధికారుల గడప తొక్కిన బాధితులు!
- ఖమ్మంలో పెరుగుతున్న రౌడీయిజంపై ప్రజల ఆగ్రహం!







### పెరుగుతున్న రౌడీయిజం - ప్రజల్లో ఆందోళన

ఈ ఘటనపై ఖమ్మం నగరవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు పోలీసు అధికారుల మద్దతుతో నడిపిస్తున్న దౌర్జన్యాలు, బెదిరింపులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబం న్యాయం కోసం పోరాడుతుంటే, పోలీసుల మౌనం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.

### ప్రైవేట్ సైన్యం దౌర్జన్యం మహిళపై అసభ్య ప్రవర్తన

ఏఎస్ఐ రాజ్యనాయక్ అనుచరులు అయిన మధ్యవర్తులు పి అప్పారావు, భాస్కర్, సాందు ఆధ్వర్యంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు బాధితుల ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. మహిళను ఇంట్లో నుంచి బయటకు లాక్కెళ్లి దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారం ఎత్తుకెళ్లి, కుటుంబ సభ్యులను తీవ్రంగా బెదిరించారు.

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలోని మధురా నగర్ రోడ్ నెంబర్ 1లో దారుణం చోటుచేసుకుంది. బ్రాయిలర్ కోళ్ల వ్యాపారం నిమిత్తం అప్పు తీసుకున్న ఓ వ్యాపారిని, ఆయన కుటుంబాన్ని ప్రైవేట్ సైన్యం వదిలిపెట్టకుండా దాడికి పాల్పడింది. ఏఎస్ఐ రాజ్యనాయక్ ఆధ్వర్యంలో అప్పు వసూలు పేరుతో వచ్చిన కొందరు వ్యక్తులు నర్వనేని నరేష్ - నైమిష దంపతుల ఇంట్లోకి చొరబడి హింసకు దిగారు. ఇంటిని ఖాళీ చేయాలంటూ బెదిరించిన దుండగులు, ఇంటి యజమాని అయిన మహిళను మొదటి అంతస్తు నుంచి క్రిందికి ఇడిచుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించారు. ఇంట్లో నగదు, బంగారం దోచుకెళ్లి, భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దారుణ ఘటన ఖమ్మం నగరంలో తీవ్ర సంచలనం రేపుతోంది. ఖమ్మం మధురా నగర్‌కు చెందిన నర్వనేని నరేష్ - నైమిష దంపతులు బ్రాయిలర్ కోళ్ల వ్యాపారం నిమిత్తం ఏఎస్ఐ రాజ్యనాయక్ వద్ద కోటి 30 లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 ఏప్రిల్ లోపు ఈ రుణాన్ని తిరిగి చెల్లించాలని ఒప్పందం జరిగింది. అయితే, అదే సమయంలో దేశవ్యాప్తంగా బర్డ్ ఫ్లూ ప్రభావం తీవ్రంగా పడడంతో వ్యాపారంలో భారీ నష్టాలు వచ్చాయి. దీంతో అప్పును సమయానికి చెల్లించలేకపోయారు. అప్పు తిరిగి చెల్లించేందుకు తమ ఇంటిని అమ్మే ప్రయత్నం చేస్తున్నామని బాధితులు చెప్పినా, మధ్యవర్తులు ఒప్పుకోకుండా హింసకు దిగారు.

### పోలీసుల గడప తొక్కిన బాధితులు

ఈ దుర్మార్గమైన ఘటన మొత్తం సీసీ కెమెరాల్లో నమోదైంది. బాధిత దంపతులు ఈ ఘటనపై హవేలీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే, ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఖమ్మం సీపీ సునీల్ దత్‌ను కలిసి న్యాయం చేయాలని వేడుకోనున్నట్టు తెలిపారు. 'మేము మా బతుకుతెరువు కోసం వ్యాపారం చేశాం. వ్యాపార నష్టాల వల్ల అప్పును సకాలంలో చెల్లించలేకపోయాం. అందుకే మా ఇంటిపై దాడి చేసి, మా ప్రాణాలను సైతం కబళించేందుకు చూస్తున్నారు. ఇప్పుడు మాకు ప్రాణహాని ఉంది. దయచేసి మాకు రక్షణ కల్పించండి' అని బాధిత దంపతులు కన్నీటి గాథ వినిపించారు. ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే ప్రజలు భయపడకుండా జీవించగలరు. అప్పు తీసుకున్న ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా తన బాధ్యత నెరవేర్చాల్సిన అవసరం ఎంతుందో, అదే విధంగా అప్పు వసూలు పేరుతో ప్రైవేట్ సైన్యం అల్లర్లు సృష్టించడం ఎంత ప్రమాదకరో కూడా అధికారులు గుర్తించాలి.

# సత్తుపల్లి లో అంతర్ రాష్ట్ర దొంగ బీభత్సం

## సత్తుపల్లి స్టేషన్ పరిధిలో నడిరోడ్డుపైనే కానిస్టేబుల్‌పై దాడి


### దాడి చేసిన నిందితుడు పరారు.. తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ నరేష్

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మండలంలో నేరస్తుల స్వైరవిహారం మరోసారి బయటపడింది. అంతర్ రాష్ట్ర దొంగ బీభత్సం సృష్టించి పోలీస్ అధికారులనే లక్ష్యంగా చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సత్తుపల్లి బస్టాండ్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ దొంగను గుర్తించిన కానిస్టేబుల్ నరేష్ అతడిని నిలువరించేందుకు యత్నించగా, ముష్కరుడు తీవ్ర ప్రతిఘటనకు దిగాడు. తుపాకీ లేకపోవడం, బలంగా అడ్డుకునే అవకాశం లేకపోవడం కారణంగా కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేసి, తీవ్రంగా గాయపరిచిన అనంతరం పరారయ్యాడు. ఈ సంఘటన నేరస్థులకు, సమాజంలో భద్రతా పరంగా ఉన్న లోపాలకు అద్దం పడుతోంది.

### ఘటన ఎలా జరిగింది?

సత్తుపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ తన విధి నిర్వహణలో భాగంగా బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని గుర్తించారు. అతడిని ప్రశ్నించేందుకు ముందుకెళ్లిన నరేష్‌ను చూసిన నిందితుడు ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. అయితే, వెంటనే అప్రమత్తమైన నరేష్ అతడిని వెంబడించి పట్టుకునే ప్రయత్నం చేశారు. నిందితుడిని పట్టుకోవడానికి శివారులో అడ్డగించిన కానిస్టేబుల్‌పై అతడు కత్తితో విరుచుకుపడ్డాడు. తల భాగంలో రెండు సార్లు, భుజం వద్ద రెండు సార్లు పొడవడంతో నరేష్ తీవ్రంగా గాయపడ్డారు. ఘటన అనంతరం నిందితుడు అక్కడినుంచి పరిగెత్తిపోయాడు.





### ప్రత్యేక బృందాలు

ఈ ఘటన అనంతరం పరారైన నిందితుడిని పట్టుకునేందుకు పోలీస్ విభాగం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అతడు ఇంకా సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్నాడా? లేక ఇతర ప్రాంతాలకు పారిపోయాడా? అనే దానిపై దర్యాప్తు జరుగుతోంది.

### నిందితుడు ఎవరు?

పోలీసులు అతడిపై ఆరా తీయగా, ఈ నేరస్తుడు ఎన్‌టీఆర్ జిల్లా చాట్రాయి గ్రామానికి చెందిన సురేందర్‌గా గుర్తించారు. అతడు అంతర్ రాష్ట్ర దొంగగా పేరుగాంచిన వ్యక్తి అని తెలుస్తోంది. పలు రాష్ట్రాల్లో చోరీల కేసులు అతనిపై నమోదయ్యాయని పోలీసులు అనుమానిస్తున్నారు.

### తీవ్ర గాయాలతో కానిస్టేబుల్

దాడిలో తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ నరేష్‌ను సహచర పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతానికి ఆయన చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. కానిస్టేబుల్ ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు. అయితే, ఒక డ్యూటీ కానిస్టేబుల్‌పై నేరస్తులు ఇంత ఉదంతంగా దాడి చేయడం పోలీసు వ్యవస్థలో సీరియస్‌గా తీసుకోవాల్సిన అంశంగా మారింది.

# నిక్షిప్త చిట్ ఫండ్ డైరెక్టర్లు అరెస్ట్

**ఖమ్మం - మహా:** గత కొంతకాలంగా నగరంలోని ప్రవేటు చిట్స్ నిర్వహిస్తు రెండు కోట్లకు పైగా మోసం చేసి చిట్టి బాధితుల నుండి తప్పించుకొని తిరుగుతున్న చిట్ ఫండ్ డైరెక్టర్లు సంగిశెట్టి కరుణాకర్, మూల ఉమామహేశ్వర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. సుమారు 42 మంది చిట్టి బాధితులకు ఇవ్వవలసిన 2 కోట్ల 17 లక్షల రూపాయలు ఇవ్వకుండా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకొని తిరుగుతున్నారని, ఇటీవల మరిపెడ బంగ్లాకు చెందిన భూక్య శ్రీనివాస్ అనే బాధితుడి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వీడియోస్ కాలనీలో ఉన్న వీరిద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. కేసు దర్యాప్తులో వుందని అన్నారు.



# రిజిస్ట్రేషన్‌తో పాటు ఎల్ఆర్ఎస్ ఆన్లైన్ చేసుకోండి

## లేఅవుట్ల రెగ్యులరైజేషన్‌పై అవగాహన సదస్సు

- ఎల్ఆర్ఎస్ ద్వారా లీగల్ ఇబ్బందుల నివారణ
- ప్రభుత్వ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
- 31 మార్చి లోపు చెల్లింపులు పూర్తిచేయాలని సూచన
- జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు

**ఖమ్మం – మహా:** ఖమ్మం జిల్లాలో లేఅవుట్ల రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. 2020లో దాదాపు 25,000 పైగా దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం అందగా, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇకపై వెంచర్లల్లో పదిశాతం ప్లాట్లు మాత్రమే రిజిస్ట్రేషన్ అయినా, మిగిలినవి అమ్ముకునే వారు తప్పనిసరిగా ఎల్ఆర్ఎస్ పూర్తిచేసుకోవాల్సిన అవసరముందని జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లు, రియల్టర్లు, రిజిస్ట్రేషన్ అధికారులతోపాటు వేలాది మంది ఆసక్తిగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2020లో ప్రవేశపెట్టిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ అనధికార లేఅవుట్లను చట్టబద్ధం చేసేందుకు కీలకంగా మారింది. 2020 ఆగస్టు 26 వరకు కనీసం 10% విక్రయించిన ప్లాట్లను మాత్రమే రెగ్యులరైజ్ చేసే అవకాశం ఉండగా, దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ పూర్తి చేయకుండా ఆస్తుల అమ్మకాలను కొనసాగించడం వల్ల భవిష్యత్‌లో అనేక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. జిల్లా రిజిస్ట్రార్ మాట్లాడుతూ, 'రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకునే వారు ప్రభుత్వ భూములు, చెరువులు లేదా పర్యావరణ పరిరక్షణ జోన్లలో ఉన్న స్థలాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి' అని సూచించారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన డాక్యుమెంట్లు, సర్వే నెంబర్లు, ఈ సీ ప్రతులు, లేఅవుట్ ప్రణాళికలు తదితర వివరాలను స్క్రీన్ ప్రదర్శన ద్వారా హాజరైనవారికి వివరించారు.



### 31 మార్చి లోపు చెల్లింపులకు 25% రాయితీ

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం, ఎల్ఆర్ఎస్ 2020 ఫీజు చెల్లింపులను 31 మార్చి 2025 లోపు పూర్తి చేసిన వారికి 25% రాయితీ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఒకవేళ చెల్లింపులు ఆలస్యమైతే ఈ రాయితీ వర్తించకపోవచ్చని రిజిస్ట్రేషన్ శాఖ స్పష్టం చేసింది. ఎల్ఆర్ఎస్ చెల్లింపుల అనంతరం అభ్యర్థులు పోర్టల్‌లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

### రియల్టర్ల ఆందోళన - ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం

ఈ సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, డాక్యుమెంట్ రైటర్లు, ఆస్తి యజమానులు తమ సందేహాలను రిజిస్ట్రేషన్ అధికారుల ముందుంచారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటం, కొనుగోలు విధానం మందగించటం వల్ల అనేక మంది రియల్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ పూర్తిచేయకపోతే ఆస్తుల రిజిస్ట్రేషన్ నిలిచిపోతుందని, దీనివల్ల భవిష్యత్తులో కొనుగోలుదారులు నష్టపోవాల్సి వస్తుందని వారు అభిప్రాయపడ్డారు. రియల్టర్ల ఆందోళనపై స్పందించిన జిల్లా రిజిస్ట్రార్ రవీందర్ రావు 'ప్రస్తుత పరిస్థితులపై రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. ఎల్ఆర్ఎస్ 2020 పై మరింత స్పష్టమైన మార్గదర్శకాలు, సులభతర పద్ధతులు అమలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం' అని హామీ ఇచ్చారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై ప్రజల్లో అపోహలు ఉండకూడదని రిజిస్ట్రేషన్ శాఖ అధికారి స్పష్టం చేశారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం, లేఅవుట్లలో 10% ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత మిగిలిన వాటిని అమ్మాలంటే ఎల్ఆర్ఎస్ పూర్తి చేయాలి. 2020కి ముందు ఉన్న అనధికార లేఅవుట్లు రెగ్యులరైజ్ చేసుకోవచ్చు.

ఎల్ఆర్ఎస్ చెల్లింపు పూర్తయ్యాక ఐ జి ఆర్ ఎస్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

### ల్ఆర్ఎస్ 2020 - ఆస్తి యజమానులకు లాభమా? భారంనా?

ఎల్ఆర్ఎస్ వల్ల భవిష్యత్‌లో లీగల్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ అధికారిక అంగీకారాన్ని పొందొచ్చు. అయితే, ఈ ప్రక్రియలో నిబంధనలు కఠినంగా ఉండటంతో చిన్న స్థాయి ప్లాట్ యజమానులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ వ్యయంతో లేఅవుట్లు రెగ్యులరైజ్ చేసుకునేలా ప్రభుత్వం మరింత సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని స్టేక్‌హోల్డర్లు అభిప్రాయపడ్డారు.

### సదస్సు హైలైట్స్ - ప్రజాప్రతినిధుల శ్రద్ధ అవసరం

ఈ అవగాహన సదస్సు ద్వారా జిల్లాలోని అనేక మంది తమ ఆస్తులకు సంబంధించి స్పష్టత పొందారు. అయితే, ప్రభుత్వం మంజూరు చేసిన 25% రాయితీని ప్రజలు పూర్తిగా వినియోగించుకోవడానికి మరింత ప్రచారం అవసరమని అనేక మంది అభిప్రాయపడ్డారు. అంతేకాక, రియల్ ఎస్టేట్ రంగంపై ప్రభావం తప్పదని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఎల్ఆర్ఎస్ -2020 ద్వారా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరనుంది. అయితే, చిన్న స్థాయి లేఅవుట్ల యజమానులు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని, ప్రభుత్వం వీరికి మరింత సడలింపులు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజలు రెగ్యులరైజేషన్ కోసం ముందుకు రావాలంటే మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టి, లబ్ధిదారులకు స్పష్టమైన దారిదీపంగా మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.




# శ్రమజీవుల సాహసయాత్ర

## కాలువల్లో చెత్త కదిలించి, నగర శుభ్రతకు అంకితమై!

- మురుగు నీటిలోనూ శ్రమను మరిచి పట్టుదలతో పనిచేసే కార్మికులు
- ప్లాస్టిక్ వ్యర్థాల పెచ్చరిల్లడం వల్ల కార్మికులపై పెరుగుతున్న శారీరక మానసిక భారం
- శుభ్రత పై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం

**ఖమ్మం – మహా:** నగరాల అభివృద్ధి కేవలం భవనాలు, రోడ్ల నిర్మాణంతో పూర్తికాదు. శుభ్రత కూడా అంతే ప్రధానమైన అంశం. రోడ్లకు ఆనుకుని ఉండే కాలువల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపించడమే కాకుండా కార్మికుల ఆరోగ్యానికి కూడా పెనుముప్పుగా మారుతోంది. వీటిని శుభ్రపరిచే పనిలో నిమగ్నమయ్యే శానిటేషన్ కార్మికులు అమానుష కష్టాలను భరిస్తున్నారు. వారి శ్రమకు తగిన గౌరవం, సౌకర్యాలు కల్పించడం సమాజ బాధ్యత. సోమవారం నగర శుభ్రత కోసం ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించబడింది. మొత్తం 20 మంది శానిటేషన్ కార్మికులతో 5, 14, 18, 27, 49, 50 డివిజన్లలో కాలువలను శుభ్రపరిచారు. మురుగు నీటిలోకి దిగిపడి చెత్తాచెదారం చేతులతోనే తొలగిస్తున్న కార్మికుల కష్టాన్ని చూశాక మానవత్వం కలిగిన ఏ మనసైనా బాధపడక మానదు. వాతావరణ వేడిమిని లెక్కచేయకుండా, దుర్వాసనను సహిస్తూ, మురుగునీటిలో నిలబడే వారి సంకల్పమే నగరాన్ని శుభ్రంగా ఉంచుతోంది.

### ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా పెరుగుతున్న శ్రమ


చెత్త ఏకకాలంలో పారేస్తే దాన్ని శుభ్రం చేయడం ఎంత కష్టమో ఈ శానిటేషన్ కార్మికులను చూస్తే అర్థమవుతుంది. కాలువల్లో పేరుకున్న ప్లాస్టిక్, డబ్బాలు, వస్త్రాలు, ఇతర వ్యర్థాలు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటున్నాయి. ట్రాక్టర్, జేసీబీ సహాయంతోనే కొంతమేరకు మట్టికుప్పలు, డిబ్రిస్ తొలగిస్తున్నారు. కానీ మురుగు నీటిలో మునిగి ఉండే చెత్తను పూర్తిగా శుభ్రం చేయాల్సింది కార్మికులే.

### జేసీబీలు, ట్రాక్టర్లతో సాయం

రోడ్డుపక్కన పేరుకుపోయిన పిచ్చిమొక్కలను, మట్టికుప్పలను ట్రాక్టర్ సహాయంతో తొలగిస్తున్నారు. కానీ మరీ లోతుగా చేరిన చెత్తను మాత్రం కార్మికులు చేతులతోనే బయటకు తీయాల్సి వస్తోంది. ఇదొక నిత్యం కొనసాగుతున్న నిశ్శబ్ద పోరాటం. ప్రజలు తమ ఇంటి ముందు ఉన్న చెత్తను కాలువల్లో వేయడం వల్ల కార్మికులకు అధికంగా పని పెరుగుతోంది.

### పౌరుల బాధ్యత ఎంత?

నగర శుభ్రత ఒక్క కార్పొరేషన్ లేదా కార్మికుల పని మాత్రమే కాదు. నగర ప్రజలందరూ తమ బాధ్యతగా భావించాలి. పునర్వినియోగం కాని ప్లాస్టిక్‌ను కాలువల్లో వేయడం వల్ల కార్మికులు ఎంత కష్టం పడుతున్నారో ఈ చిత్రాన్ని చూసినవారు సులభంగా అర్థం చేసుకోవచ్చు. శుభ్రతకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునివ్వాలి. చెత్తను ప్రామాణిక పద్ధతిలో పారేయడం, మురుగునీటిలో ప్లాస్టిక్ పడకుండా చూడడం ద్వారా కార్మికుల కష్టాన్ని తగ్గించొచ్చు. ఈ కార్మికుల కష్టానికి గౌరవమిచ్చే సమయం ఆసన్నమైంది. ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఈ నిబద్ధత గల కార్మికుల ఆరోగ్య రక్షణ, సౌకర్యాల మెరుగుదల కోసం మరింత కృషి చేయాలి. ఒక వేళ కాలువల్లో చెత్త పారేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే నగర శుభ్రత సాధ్యమవుతుంది. శ్రమ జీవుల త్యాగం వ్యర్థం కాకుండా ప్రజల సహకారం ఉండాలి.



# యంగ్ ఇండియా స్కూల్స్‌కు భారీ నిధులు

## వైరా నియోజకవర్గానికి 200 కోట్ల నిధుల మంజూరు

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు

- అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచిన గత ప్రభుత్వం
- ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలను సాకారం చేసే కృషి
- సీతారామ ప్రాజెక్టు పునరుద్ధరణ - రైతులకు గోదావరి జలాలు
- సీఎం, డిప్యూటీ సీఎంలకు ఎమ్మెల్యే రాందాస్ కృతజ్ఞతలు

**వైరా - మహా:** వైరా నియోజకవర్గ అభివృద్ధిలో మరో మైలురాయి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం భారీగా రూ. 200 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధుల కేటాయింపుపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు నియోజకవర్గ ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### యంగ్ ఇండియా స్కూల్స్‌కు రూ. 200 కోట్లు

వైరా నియోజకవర్గంలో విద్యా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కోసం రూ. 200 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో అత్యాధునిక వసతుల కలిగిన పాఠశాలలను అభివృద్ధి చేసి, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడిందని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ పేర్కొన్నారు.

### సీతారామ ప్రాజెక్టు పునరుద్ధరణ గోదావరి జలాలు వైరాకు

గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో భారీ దోపిడీకి పాల్పడిందని, ఇందిరా సాగర్ ప్రాజెక్టు పేరును తొలగించి 'సీతారామ ప్రాజెక్టు'గా నామకరణం చేసి వేల కోట్ల రూపాయలు దండుకున్నారని ఎమ్మెల్యే రాందాస్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి, గోదావరి జలాలను వైరా రిజర్వాయర్కు అందించిందని ఆయన తెలిపారు. రైతులకు నీరు అందడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారనీ, బీఆర్ఎస్ నాయకులు దీనిని చూసి మౌనంగా ఉండలేక, తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, బీడీకే రత్నం, మచ్చ బుజ్జి, పల్లపు కొండలు, మచ్చ రామారావు, వీరంశెట్టి సీతారాములు, జవ్వాజి నాగరాజు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, కోసూరి శ్రీను, శీలం సురేందర్ రెడ్డి, గద్దె మల్లికార్జున్, మల్లు రామకృష్ణ, నరవనేని అశోక్, నగనబోయిన కృష్ణ, రాయల పుల్లారావు, జయరాజు, పుల్లంరాజు, పనితి సురేష్, గుగులోతు భీముడు, ధరావత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



### రైతుల కోసం కాంగ్రెస్ పోరాటం

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, ఇందిరమ్మ కాలంలో రైతులకు అందించిన ప్రోత్సాహాన్ని మరల పునరుద్ధరించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాందాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ కింద రూ. 2 లక్షలు మంజూరు చేయడం గొప్ప ముందడుగని, గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారని తెలిపారు.

### గత ప్రభుత్వం అప్పుల ఊబిలో రాష్ట్రాన్ని ముంచింది

తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టేసిందని, మొత్తం రూ. 7.19 లక్షల కోట్లు అప్పుగా తీసుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీసే పరిస్థితికి తెచ్చిందని రాందాస్ విమర్శించారు. ఈ రోజు కూడా రాష్ట్ర ప్రభుత్వం గత హయాంలో చేసిన అప్పులపై రూ. 600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి

**ఖమ్మం, మార్చి -10, మహా:** రబీ పంటను కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి రబీ సాగునీటి సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో కలిసి క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంట నష్టం జరగకుండా, ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో కొంత నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్లు వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పంట నష్టాన్ని తగ్గించాలని మంత్రి ఆదేశించారు. రాజకీయ దురుద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన అధికారులు, కలెక్టర్ లు వెంటనే స్పందించి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా క్లారిటీ ఇవ్వాలని మంత్రి కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద, 37 లక్షలు బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువల ద్వారా విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా, పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం, అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నవాటిని పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు, కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసినా భూగర్భ జలాలు తగ్గిపోవడానికి వరి పంట అధికంగా వేయడమే కారణమని, ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు, ఐదు ఎకరాలలో ఆయిల్ పామ్ పంట పండుతుందని, ప్రతి జిల్లాలో అనుకూలమైన నేలలుఉన్నాయని, వీటిలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. బోర్ వెల్, నీటి ప్రాజెక్టులు ఉన్న ప్రాంతాల్లో రాబోయే సంవత్సరం పంటల మార్పిడి విధానం తప్పనిసరిగా చేయాలని, ఆయిల్ పామ్, హార్టికల్చర్ పంటల వైపు రైతుల దృష్టి మార్చాలని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీలు విడుదల చేశామని తెలిపారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వార్తాపత్రికల్లో వచ్చే తప్పుడు వార్తలకు స్పందించడంతో పాటు, జిల్లాలో రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు, సాగు అవుతున్న పంట వివరాలు, నీటి సరఫరా చేసి కాపాడిన పంట వివరాలు కూడా పత్రికల్లో ప్రచురించేలా చూడాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా నీటి కోసం ఆందోళనలు చేయడం, పైప్ లైన్ ప్రాంతాలలో షెటర్లు ఓపెన్ చేయడం వంటి పరిస్థితి ఉంటే వెంటనే పోలీసు శాఖను అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ లు వాసంతి, వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.